W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
22-10-2025





## పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం



04

పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటలు పాల్గొని ప్రసంగించారు.



మహా ఎఫెక్ట్

ఫారెస్ట్ ప్లాంటేషన్‌లో

# కలప చోరీపై విచారణ

## మహాపత్రిక కథనానికి స్పందించిన అటవీశాఖ

### విచారణ చేపట్టిన టాస్క్ ఫోర్స్ టీమ్

కలపచోరీపై మహా పత్రికలో ప్రచురితమైన కథనానికి అటవీశాఖ స్పందించింది. ఫారెస్ట్ ప్లాంటేషన్ లో కలప చోరీ అంటూ మహాపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన భద్రాద్రి జిల్లా అటవీ శాఖ చర్యలు చేపట్టింది. జూలూరుపాడు అటవీ రేంజ్ గుండెపుడి బీట్ పరిధిలోని ఫారెస్ట్ ప్లాంటేషన్ లో జరిగిన కలప దోపిడిపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా అటవీశాఖ అధికారి క్రిష్టా గౌడ్ విచారణకు ఆదేశించాచారు.

*జూలూరుపాడు, మహా*

జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం డిఆర్ఓ సలూజ ఆధ్వర్యంలో గుండెపుడి బీట్ పరిధిలోని ఫారెస్ట్ ప్లాంటేషన్ లో మంగళవారం విచారణ చేపట్టారు. ప్లాంటేషన్ లో ఎంత మేరకు నష్టం జరిగింది. ఎన్ని చెట్లు అక్రమంగా నరికి తరలించారు. వాటి సైజులు, కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ సలూజ విలేకరులతో మాట్లాడుతూ ప్లాంటేషన్ లో ఎన్ని చెట్లు అక్రమంగా నరికారో వాటిని గుర్తించడం జరిగిందని తెలిపారు. వాటి కొలతలను సేకరించి ఏ మేరకు నష్టం జరిగిందో అంచనా వేసి ఈ నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. తదుపరి ఉన్నతాధికారులు బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఎఫ్ఎస్ఓ లు లోకనాథం, ప్రసాదరావు, బీట్ ఆఫీసర్ రాఘవరావు, బి రాములు తదితరులు పాల్గొన్నారు.



06

నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ

## పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి , జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి మంగళవారం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



07

## కోడిపుంజు ఖరీదు అక్షరాల రూ. 3500

వైద్యం వికటించి మూగజీవాలు మృత్యు పడిన ఘటన కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధిత రైతులు తెల్పిన వివరాలు ప్రకారం గిద్దవారిగూడెంకు చెందదిన జర్పుల లాల్‌సింగ్ తన మేక కాలుకు పెన్సింగ్ వైరు గ్రుచ్చుకోవటంతో దానిని కారేపల్లి ప్రభుత్వ పశు వైద్యశాలకు తీసుకెళ్లాడు. పశు వైద్య సిబ్బంది మేకకు ఇంజక్షన్ వేశారు.

## పరిసరాల పరిశుభ్రతలో మాకు మేమే సాటి





**సత్తుపల్లి,మహా:** నిత్యం ఉన్నత అధికారులతో సమావేశాలు,బొగ్గు వెలికితీత కార్మికులతో సమీక్షలు,గని పరిశీలనా వంటి కార్యక్రమాలలో బిజీగా ఉండే జలగం వెంగళరావు ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి ప్రహ్లాద్ కార్యాలయ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించారు. 19వ రోజు స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో పాల్గొని తాను పనిచేస్తూ తన సిబ్బందితో పనిచేయిస్తూ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. బొగ్గు ఉత్పత్తి సాధించడంలో పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దడంలో తమ సిబ్బంది శక్తి వంచన లేకుండా శ్రమిస్తారని ఈ విషయంలో వారికి వారే సాటి అని ప్రశంసించారు. పరిసరాల పరిశుభ్రత ఒక్కరోజు కార్యక్రమం కాదని సిబ్బంది విధులు నిర్వహించే ప్రాంతంలో కార్యాలయాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.ఎం బి.రాజేశ్వరరావు, జి.కళ్యాణ్ రామ్,ప్రాజెక్ట్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు,సంక్షేమ అధికారి దేవదాసు,అధికారులు, దినసరి కూలీలు,సెక్యూరిటీ సిబ్బంది,శిక్షణ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

- నేలపట్ల గ్రామ అభివృద్ధికి 6 కోట్ల 31 లక్షల నిధులు మంజూరు
- ధర్మ తండా గ్రామ అభివృద్ధికి 5 కోట్ల 95 లక్షల నిధులు మంజూరు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి





**కూసుమంచి, అక్టోబర్, 21, మహా:** పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు 2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు 3 కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో 34 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి భవనానికి 5 లక్షల రూపాయలు, త్రాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి 46 లక్షలతో అంతర్గం సిసి రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హుడైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో 2 కోట్ల 75 లక్షలతో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు, ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకట్రామాపురం ఆర్ అండ్ బి రోడ్డు వరకు వయా ధర్మతండ బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రదారులపైనే కాకుండా సూత్రధారుల పాత్రపై చర్యలు తీసుకోవాలి



**కొత్తగూడెం టౌన్, మహా:** రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ)స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా శాఖలో బస్సులు లారీలు ఫిట్ నెస్ సర్టిఫికెట్ లైసెన్స్ లు కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ లు ఇలా ప్రతి పనికి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని దీనికోసం ప్రత్యేక ప్రైవేటు వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మరి ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు ఏజెంట్లు వసూలు చేసి అధికారులకు డబ్బులు ముట్ట చెబుతారని చెక్ పోస్ట్ ల వద్ద ఇసుక లారీలు ట్రాక్టర్ లు కాసుల వర్షం కురిపిస్తున్నాయని ఓవర్ లోడుతో వెళ్ళే వాహనాలకు రేట్ ఫిక్స్ చేసుకొని దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో నాయకులు చెప్పినట్టు ఇసుక లారీలకు ట్రాక్టర్ లకు స్కూల్ బస్సులకు రాయితీలు ఇస్తున్నారనేది బహిరంగ రహస్యమన్నారు. ప్రతి ఏటా స్కూల్ బస్సుల ఫిట్ నెస్ సర్టిఫికెట్ జారీ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు ఏజెంట్లు డబ్బులు వసూళ్లు చేసి అధికారులకు ముట్ట చెబుతారని పిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు తూతూ మంత్రంగా చెక్ పోస్ట్ లపై దాడులు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా వీరి వెనుక ఉన్న సూత్రధారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా శాఖలోని అవినీతి తిమింగలాలు బయటకు రావాలంటే కిందిస్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు వారి ఆస్తులపై వారి బినామీల ఆస్తులపై విజిలెన్స్ అండ్ ఏన్ఫోర్స్మెంట్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బన్నీ, వినయ్, మురళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని ఢీకొట్టిన డీసీఎం





**బోనకల్ మహా:** బోనకల్ మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామంలో ఈరోజు మధ్యాహ్నం ఇంటి ముందు నిలుచున్న వ్యక్తిని డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది అతని కి తీవ్ర గాయాలు అవ్వడంతో108 అంబులెన్సులో హాస్పటల్ కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో లో చనిపోయాడు అతని పేరు కొండ హుస్సేన్ అతని వయసు 40 సంవత్సరాలు అతనికి ఇద్దరు పిల్లలు ఈ యొక్క ప్రమాదానికి వ్యాన్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని స్థానికులు చెబుతున్నారు

## మార్కెట్ కమిటి చైర్మన్ జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 21 మహా:** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం చైర్మన్ వెన్నపూసల సీతారాములు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తకొత్తూరు గ్రామంలో ఆయన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలలో పలువురు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజేశ్వరపురం సోసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి. మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్. పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ తదితరులు చైర్మన్ కు శుభాకంక్షలు తెలిపారు.

# చెరువులో పర్యాటకుల సందడి...!





**నేలకొండపల్లి, మహా:** మండలం లోని చెరువుమాధారం చెరువు వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. చెరువు అలుగు పోస్తుండటంతో... మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. చెరువు అలుగు వద్ద ఈత కొడుతూ సరదగా గడిపారు. సెల్ఫీలు దిగుతూ... ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషం గా గడిపారు. చెరువు వద్ద ఉన్న వనరులను వినియోగించి... మరింత అభివృద్ధి చేసి...పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి కోరారు.

## గ్రూప్-1లో ప్రతిభ కనబరిచిన వివి విద్యాలయం విద్యార్థులకు సన్మానం



**సత్తుపల్లి, మహా:** పట్టణ పరిధిలోని వి.వి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రాథమిక విద్యను అభ్యసించి 2025 గ్రూప్ 1 ఫలితాలలో ప్రతిభ కనబరిచి డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (డి.ఎస్.పి)గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన గోలి హిమ వర్షిని,మెడికల్ విభాగంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన తాటి ప్రమోద్ సాయిని పాఠశాల కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి,పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువులో ప్రాథమిక విద్య పునాది వంటిదని ఆ పునాదిపై భవిష్యత్తును నిర్మించుకున్న విద్యార్థులు ఇలా ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేత



**జూలూరుపాడు, మహా:** స్మశాన వాటికకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మండల పరిధి పడమట నర్సాపురం గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న స్మశాన వాటిక ఉపయోగంలో లేనందున భూమిలేని నిరుపేదలు చనిపోతే అంత్యక్రియలు నిర్వహించేందుకు నానా అవస్థలు పడవలసి వస్తుందని తెలిపారు. కావున గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని కొంత స్మశాన వాటికకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శరవాణిలో స్థానిక తహసీల్దార్ టి శ్రీనివాస్ తో మాట్లాడి ప్రభుత్వ భూమిని పరిశీలించి గ్రామస్తుల కోరిక మేరకు స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లేళ్ళ రామిరెడ్డి, లేళ్ళ అప్పిరెడ్డి, లేళ్ళ గోపాలరెడ్డి, దొడ్డి నరసింహారావు, బాదావత్ వెంకట్రామ్, బాదావత్ రామకోటి, గోసు రామారావు, సంఘం చిన్నరాజు, తెల్లం నరసింహారావు దొర, తెల్లబోయిన మల్లికార్జునరావు, మొవ్వ శ్రీనివాసరావు, షేక్ ముస్తఫా, లేళ్ళ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల దుస్థితి ప్రభుత్వానికి తెలిసేలా బీఆర్ఎస్ డిజిటల్ క్యాంపెయిన్

**జూలూరుపాడు, మహా:** జిల్లాలో ధ్వంసమైన రహదారుల తీరుతెన్నులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా మండల పరిధి మాచినేనిపేట తండా వద్ద ధ్వంశమైన కొత్తగూడెం టూ ఖమ్మం ప్రధాన రహదారిపై కూర్చొని నిరసన తెలిపారు. ఆ రహదారులు ధ్వంసమైన తీరు కన్పించేలా సెల్ఫీలు దిగి ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## చెక్కును అందజేసిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం దేవల కొండలరావు అను వ్యక్తి విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు సంబంధిత విద్యుత్ అధికారుల మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఇన్సూరెన్స్ ఐదు లక్షల చెక్కును మంజూరు చేయించడం జరిగింది. మరణించిన కొండలరావు భార్య దేవల దుర్గకు ప్రభుత్వం ద్వారా మంజూరైన విద్యుత్ ఇన్సూరెన్స్ చెక్కును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. మంగళవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వరరావు, ఏడిఏ కోక్యా నాయక్, కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల నాయకులు చాట్ల పరుశురాం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందునూరి ఏడుకొండలు, కందునూరి లక్ష్మీనారాయణ, ఏర్ల నరేష్, దేవల వెంకటస్వామి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాయబారపు స్వాతి- రమేష్‌కు మాతృ వియోగం



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జక్కేపల్లి ఏస్సీ కాలనీ మాజీ సర్పంచ్ రాయబారపు స్వాతి-రమేష్ కు మాతృ వియోగం జరిగింది. రమేష్ తల్లి కొండమ్మ మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద తుదిశ్వాస విడిచారు. దీంతో చనిపోయిన విషయం తెలుసుకుని కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ సభ్యులు, జర్నలిస్ట్ లు కొండమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమేష్ ను ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

**రమేష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ..**

బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ తల్లి కొండమ్మ మృతి విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, సతిమణి విజయలక్ష్మి హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి జక్కేపల్లి ఎస్సీ కాలనీకి వచ్చారు. కొండమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రమేష్ కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు.

## ప్రతి అమావాస్యకు అన్నదానం






**ఖమ్మం, మహా :** 'అన్నదానం అన్ని దానాల కంటే మిన్న' అనే నినాదంతో ప్రతి నెల అమావాస్య రోజున నిరుపేదలకు అన్నదానం చేస్తూ పంచాక్షరి అన్నదాన సేవా సమితి ఏడు వసంతాలు పూర్తి చేసుకుంది. 2018 దీపావళి రోజున ఐదుగురు స్నేహితులు ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టాలనే సేవా దృక్పథంతో ఖమ్మం వైరా రోడ్ లో గల జలాంజనేయ స్వామి గుడి ముందర ప్రారంభించిన ఈ సమితి, నేటికీ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోంది. కరోనా కాలంలో మానవత్వాన్ని చాటుకున్న పంచాక్షరి సభ్యులు... కోవిడ్ కాలంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ బాధితులకు, ఇతర రోగులకు ప్రతిరోజు అల్పాహారం అందించడం తో పాటు వెనుకబడిన కాలనీలలోని పేద కుటుంబాలకు, పేపర్ బాయ్స్‌కు గుడ్లు, నిత్యావసర సరుకులు, మాస్కులు పంపిణీ చేయడం జరిగింది.

## తహశీల్దార్ కార్యాలయంలో

# విష సర్పాలు....!



**నేలకొండపల్లి, మహా:** నిత్యం ప్రజలు...అధికారులతో కళకళలాడే కార్యాలయం విష సర్పాలకు వేదికగా మారింది. నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయం లో మంగళవారం ఓ పాము ఏకంగా కార్యాలయం లోకి వచ్చింది. కార్యాలయంలోకి అకస్మికంగా పాము కనిపించ టంతో ఆందోళన చెందారు. పాము కలకలం అక్కడ ఉన్న అధికారులు... వివిధ పనుల నిమ్మిత్తం కార్యాలయం కు వచ్చిన ప్రజలు పరుగులు తీశారు. వివిధ విభాగాల గదులలోకి వెళ్లి సంచరిస్తుండటంతో ఉలిక్కిపడ్డారు. చివరకు ప్రజలు వెంట పడి కార్యాలయంలోనే హతమార్చారు. కార్యాలయం పరిసర ప్రాంతం అంతా పిచ్చి మొక్కలు ఉండటంతో విష సర్పాలకు వేదికగా మారింది. ఇటీవల కూడ పాములు కార్యాలయం లోకి వచ్చాయి. తహశీల్దార్ కార్యాలయం ఆవరణ పరిశుభ్రంగా లేకపోవటం వలన విష సర్పాలు సంచరిస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## దేవాలయంకు యాంపిల్ ప్లేయర్ అందజేత



**నేలకొండపల్లి, మహా:** మండలం లోని అమ్మగూడెం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంకు గ్రామానికి చెందిన భక్తులు యాంపిల్ ప్లేయర్‌ను అందించారు. మంగళవారం దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో అడపాల వెంకమ్మ జ్ఞాపకార్థం దేవాలయం లో సుప్రభాతం వినిపించే అవసరమైన యాంపిల్ ప్లేయర్ ను కుటుంబ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో అడపాల రామారావు. అడపాల కోటయ్య, దేవాలయం కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ పోలీస్ పటాలములో పోలీస్ అమరవీరుల దినోత్సవం





**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని 15 బెటాలియన్ కార్యాలయంలో పోలీస్ అమర వీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరులకు బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు నివాళులు అర్పించారు. పోలీస్ సిబ్బంది స్మృతి పెరేడ్ నిర్వహించి పోలీస్ అమరవీరులకు గౌరవ వందనం తెలిపారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు లోపించినప్పుడు వాటిని అదుపు చేయడానికి ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడే యోధుడు పోలీస్ అని అమరవీరుల స్మృతులను గుర్తు చేసుకుని వారికి నివాళులు అర్పించడం అభినందనీయమని అన్నారు. విద్రోహుల చేతి నుండి సమాజ రక్షణకు పోలీస్ ప్రతిక్షణం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య, అధికారులు, కానిస్టేబుల్స్, హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

# పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం

- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్
- అమరవీరుల త్యాగాలు మరువలేనివి
- ఎస్పీ రోహిత్ రాజు
- ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం





**భద్రాద్రి బ్యూరో, మహా:** పటిష్టమైన శాంతి భద్రతలతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటలు పాల్గొని ప్రసంగించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడూ పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని ఎండ వాన పగలు రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అన్నారు. 1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజు ఇదని తెలిపారు. ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని, 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేందర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాభై కిలోల బియ్యం వితరణ



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలోని సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస పాఠశాలకు సింగరేణి ఉద్యోగి 50 కేజీల బియ్యం వితరణతో పాటు పాఠశాల విద్యార్థులతో భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్-2 డంపర్ సెక్షన్ ఉద్యోగి షేక్ యాకూబ్ పాషా-మెహరూన్ దంపతుల చిన్న కుమారుడు, అమెరికాలో నివసిస్తున్న షేక్ ఆశిఖ్ జన్మదిన వేడుకలు మంగళవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఆశిఖ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలకు యాభై కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేయడంతో పాటు విద్యార్థులతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రతి ప్రత్యేకమైన వేడుకల రోజులను పాఠశాల విద్యార్థులతో పాలుపంచుకుంటూ పిల్లల్ని ప్రోత్సహిస్తున్న యాకూబ్ పాషా-మెహరూన్ కుటుంబ సభ్యులకు నిర్వాహకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి సింగరేణి సేవా సమితి సభ్యుడు యస్.డి. నా సర్ పాషా సమన్వయ కర్తగా వ్యవహరించారు. షేక్ ఆఫ్రిది, హుమైరా, ఖాజా మొయినుద్దీన్, షమీనా, జరీనా, షేక్ మహబూబ్ జానీ, షబానా, సేవా సమితి సభ్యులు అంగోత్ మంగీలాల్ పాల్గొన్నారు.

# ఫైలేరియా నిర్మూలనే ఇంటింటి సర్వే లక్ష్యం

**కూసుమంచి, మహా:** ఫైలేరియా వ్యాధి వ్యాప్తి పూర్తిగా ఆగిపోయిందో లేదో నిర్ధారించేందుకు చేపట్టిన ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే (టీఏఎస్ – 1) మంగళవారం కూసుమంచి మండలకేంద్రంలోని మైసమ్మ టెంపుల్ ఏరియాలో నిర్వహించారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం ఫైలేరియా వ్యాధి వ్యాప్తి నిలిచిపోయిందని శాస్త్రీయంగా నిర్ధారించడం జరిగిందని తద్వారా ఫైలేరియా నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అనేక కార్యక్రమాలు వైద్యారోగ్య శాఖనుంచి అమలు చేస్తున్నామని మండల వైద్యాధికారి సాయికుమార్ అన్నారు. కూసుమంచి మండలకేంద్రంలో నిర్వహించిన సర్వే కార్యక్రమానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) పరిశీలకురాలు హారిక హాజరైనట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఫైలేరియా అనేది దోమల ద్వారా వ్యాపించే వ్యాధి. ఇది సాధారణంగా రాత్రి సమయాల్లో కుట్టే క్యూలెక్స్ దోమల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. దీని కారణంగా మన శరీరంలోని లింప్ నాళాలు దెబ్బతిని, కాళ్లు లేదా చేతులు వాపు రావడం, "ఎలిఫెంటియాసిస్" అని పిలవబడే తీవ్ర స్థితి ఏర్పడుతుందన్నారు. ఈ వ్యాధిని దేశవ్యాప్తంగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం "ఫైలేరియా నిర్మూలన జాతీయ కార్యక్రమం"ను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఫైలేరియా వ్యాప్తి పూర్తిగా ఆగిపోయిందో లేదో నిర్ధారించడానికి ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే ను కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సిబ్బంది నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే 20 సంవత్సరాలు పైబడిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, తమ సిబ్బంది ఇంటింటికీ తిరిగి మొత్తం 58 ఇళ్లను నమూనా ప్రకారం పరిశీలించినట్లు తెలిపారు. ప్రాథమిక స్క్రీనింగ్‌లో పాజిటివ్‌గా తేలిన వ్యక్తుల నుండి రాత్రివేళ రక్త నమూనాలు సేకరించి, మైక్రోఫైలేరియా లార్వా ఉందో..? లేదో..? పరీక్షిస్తారని తెలిపారు. పాజిటివ్‌గా తేలిన వారు తగిన చికిత్స, ఫాలో–అప్ అందుకుంటారని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సాయికుమార్, డబ్ల్యూహెచ్వో పరిశీలకురాలు హారిక, సూపర్ వైజర్లు కొండలరావు, కిరణ్ కుమారు, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్కే ఫర్హత్ నాజ్, హెల్త్ అసిస్టెంట్ జీ రవిబాబు, ఏఎన్ఎం జీ ధనలక్ష్మి, ఆశాలు ఎన్ రజినీ కుమారి, కే మరియమ్మ, ఎన్ విజయకుమారి, కే రమాదేవి పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన కిలారు మనోహర్

**చింతకాని, మహా:** ప్రగతి భవన్ లో డిప్యూటీ సీఎం ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబు.చింతకాని గ్రామంలో ఉన్న సమస్యలు మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.చింతకాని గ్రామం లో దూరంగా ఉన్న గృహల కు మరియు స్మశాన వాటిక వరకు విద్యుత్తు లైను మంజూరు కొరకు,చింతకాని నల్ల చెరువు పెద్ద తూము మరమ్మతులు, అలాగే పెద్ద తూము కాలువ పాడై పోయి చివరి ఆయకట్టు కు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి వివరించి చింతకాని నల్ల చెరువు పెద్ద తూము కాలువ ను కాంక్రిట్ కాలువ నిర్మించాలనిమరియు ఇతర అభివృద్ధి కార్యక్రమలకు నిధులను మంజూరు చేయాలనీ కోరటం జరిగింది.



# ప్రత్యేక ప్రాంతంలో మద్యం టెండర్ల ప్రక్రియను కొనసాగించాలి

**కొత్తగూడెం టౌన్, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాబు క్యాంప్ ఏరియాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రజల నివాస గృహాల మధ్య మద్యం టెండర్ల ప్రక్రియ కొనసాగించడం వల్ల ఇబ్బందికరంగా మారిందని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ప్రాంతంలో ఎక్సైజ్ కార్యాలయం ఉండడంవల్ల టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని ప్రాంతంలో ప్రజల నివాస గృహాలు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని కారణంగా ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. ఈ వారం రోజులుగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి ప్రజలను తిరగనివ్వకపోవడం దరఖాస్తుదారులు తెచ్చిన కార్లను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి అటు ప్రజలకు ఇటు వాహనదారులకు అటు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ప్రాణ సంకటాన్ని కలిగించిన మద్యం టెండర్ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఎంతో దుర్మార్గమని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతమైతే ప్రజల నుండి తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమాజంలో అసాంఘిక కార్యక్రమాలకు, భార్యాభర్తల గొడవలతో కాపురాలు కూలిపోవడానికి, అల్లర్లకు రేపులకు మర్డర్లకు అతి ప్రధానమైనటువంటి బ్రాందీ విస్కీ మందును ప్రజల కొరకు ప్రజల చేత ప్రజల యొక్క ప్రజా ప్రభుత్వము అనే ప్రభుత్వమే విచక్షణారహితంగా మందును విక్రయించడం ఎంతో శోచనీయమైనదని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆవేదనను వ్యక్త పరిచారు. మన రెండు తెలుగు ప్రభుత్వాలు పొరుగున ఉన్న గుజరాత్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అక్కడ మద్యం మాంసం విక్రయాలను నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు. ఆ ప్రభుత్వానికి కావలసిన ఆదాయ వనరులను, లంచాలను అవినీతి అక్రమాలను రూపుమాపి వేరే మార్గాలలో చట్టబద్ధంగా సంపాదించుకొని అన్ని రాష్ట్రాలకు ఆదర్శ రాష్ట్రంగా నిలబడిందని ఆ రాష్ట్రాన్ని చూసి మన నాయకులు, రాజకీయ పార్టీలన్నీ సిగ్గుతో తలవంచుకోవాలని ఆచార్య డాక్టర్ మద్దెల హితవు చెప్పారు. గృహాల మధ్య టెండర్ లు నిర్వహించడం పట్ల మద్దెలతో పాటు జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు, గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చింతలచెరువు గిరీశం, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు అపరబాలు అల్లిశంకర్, సినీ నటులు చిత్రపురి సొసైటీ కార్యదర్శి తాండూర్ ధనరాజ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి లావుడియా సత్యనారాయణ, కార్యదర్శి వరప్రసాద్, పి.సురేందర్, డాక్టర్ జోసఫ్, రాకేష్ అసహనం వ్యక్తం చేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం ఉండకూడదు

**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఇళ్ల నిర్మాణ పనుల స్థితిగతులను సంబంధిత అధికారుల నుండి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగరాదని స్పష్టం చేశారు. ఇల్లు మంజూరై కట్టుకోలేని లబ్ధిదారులను గుర్తించి వారికి డ్వాక్రా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణ సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. లబ్ధిదారుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. అధికారులు ప్రతి ఇంటి పనిపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని సమయానికి నెరవేర్చడమే తమ లక్ష్యమని జారె ఆదినారాయణ పేర్కొన్నారు.



## వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకొండి



**కారేపల్లి, మహా :** వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద వ్యవసాయ పనిముట్లు కావ ల్సిన రైతులు ధరఖాస్తు చేసుకోవలని మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్ తెలిపారు. మంగళ వారం కారేపల్లిలోని వ్యవసాయశాఖ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ దరఖాస్తు లను ఈనెల 24వతేది లోపు తమ క్లస్టర్ పరిధిలో గల ఏఈఓ లను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా ఎస్ఎంఏఎం పథకం కింద బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, నాప్ సాక్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, ట్రాక్టర్ పనిముట్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు, బ్రష్ కట్టర్లు, వరి గట్లు తయారు చేసే మిషన్, వరిగడ్డి మోపు తయారు చేయు యంత్రము సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయన్నారు. ట్రాక్టర్ పనిముట్లు కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, పాస్ ఫోటో తో పాటు ట్రాక్టర్ కాగితాలను జత

## పోలీసు అమర వీరులకు నివాళులర్పించిన మండల నాయకులు

**దమ్మపేట ,అక్టోబర్ 21 మహా :** శాంతి భద్రతల ను కాపాడటంలో , దేశరక్షణ లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణ లో అమరులైన పోలీసు సోదరులకు మండల నాయకులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. అక్టోబర్ 21అనగానే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అని గుర్తు చేసుకున్నారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల మండల అద్యక్ష ,కార్యదర్శులు పోలీసు అమరవీరులకు జోహార్లు తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏడీఏ



**కారేపల్లి, మహా:** కారేపల్లిలో ఎరువుల దుకాణాలను వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ అకస్మికంగా తనిఖీ చేసారు. స్టాకు సేల్స్ రిజిస్టర్ లను పరిశీలించి గోడౌన్లలో ఉన్న ఎరువులను, పిఓఎస్ మిషిన్ల లో ఉన్న ఎరువుల స్టాక్ ను తనిఖీ చేశారు. డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయించకూడదని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు రశీదు లేకుండా పురుగుమందులు, విత్తనాలు కొనుగోలు చేయవద్దాన్నారు. అనుమతులు లేకుండా పురుగుమందులు స్టాక్ చేసి విక్రయాలు జరిపితే పీడీ యాక్ట్లు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిషేధిత, అనుమతులు లేని పురుగుమందులు, బయో మందులు విక్రయాలపై నిఘా ఉంచామన్నారు. ఎవరికైన తెలిస్తే పోలీసులకు గాని, వ్యవసాయశాఖ అధికారులకు తెల్పాలని కోరారు. ఏడీఏ వెంట ఏవో బట్టు అశోక్ కుమార్, ఏఈఓ లు పాల్గన్నారు.

## నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఖమ్మం,మహా:** ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి లో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి , జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి మంగళవారం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, 25 కోట్ల రూపాయల వ్యయంతో పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. 24.70 కోట్ల వ్యయంతో సివిల్ పనులు, 30 లక్షలతో పరికరాలను చేపట్టామన్నారు. కళాశాల బ్లాక్ ను జిం2 లో 3 ఫ్లోర్ లలో, హాస్టల్ బ్లాక్ ను జిం3 నాలుగు ఫ్లోర్ లలో నిర్మాణం చేపట్టామన్నారు. హాస్టల్ భవన నిర్మాణం పనులు తుది దశలో ఉండగా, కళాశాల నిర్మాణ పనులకు సంబంధించి టైల్స్, సానిటరీ, వాల్ పుట్టి పనులు పురోగతిలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. చేపట్టాల్సిన పనుల విషయమై మంత్రి, అధికారులకు పలు సూచనలు చేశారు. మిగులు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, భవనాలను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వెలవెలబోతున్న మాంసం దుకాణాలు

### కాయగూరలకు ధరలు పెరిగే అవకాశం..కిక్కిరిసి పోయే శైవక్షేత్రాలు



**దమ్మపేట ,అక్టోబర్ 21మహా :** కార్తీకమాసం రాగానే ప్రతి ఒక్కరిలో భక్తిభావాలు పెంపొందుతాయని చెప్పవచ్చు. అప్పటి వరకు మాంసాహారాన్ని అతి మిక్కిలి గా సేవించే వారైనా సరే ..కార్తీకమాసం వచ్చిందంటే చాలు ..చాలా మంది మద్యం ,మాంసం లకు దూరంగా ఉంటారనేది నానుడి. దీపావళి పండుగ తెల్లవారినుండే కార్తీక మాసం ఆరంభం కావాల్సి ఉండేది ,గానీ అమావాస్య తగులు ,మిగులు వలన ఒక రోజు ఆలస్యంగా ప్రారంభం అయినప్పటికీ మాంసం దుకాణాలు మంగళవారం కూడా వెలవెలబోతూ దర్శనమిచ్చాయి. నేటి నుండి పూర్తి స్థాయిలో చికెన్ ,మటన్ దుకాణాలకు కాస్తంత ఖాళీ కనిపించే అవకాశం ఉంది. గ్రుడ్డు ధరలు కూడా తగ్గుముఖం పట్టే అవకాశాలు లేకపో లేదు. ప్రతి వారు అత్యంత గా కూరగాయల భోజనాలే చేయాల్సి ఉంటుంది. అందునా కార్తీక వనసమారాధనలు కూడా కార్తీక మాసంలోనే ప్రత్యేక తను సంతరించుకుంటాయి కాబట్టి ,ఉసిర చెట్టు భోజనాలు ,వన భోజనాలు ,తీర్ధ యాత్రలు ఇలా ప్రతి వారి ఇంట చాలా ఖర్చుతో కూడుకున్న మాసం. ఈ కార్తీకమాసం. అందుకే కూరగాయల ధరలు అమాంతం ఆకాశన్నంటే అవకాశం లేకపోలేదంటున్నారు భోజన ప్రియు లు. కార్తీకమాసం ఆరంభం నుండే తెల్లవారు జామున 4గంటలనుండే శివాలయాలు ఓం నమఃశివాయ నామ స్మరణతో మారుమ్రోగే అవకాశాలు ఉన్నాయంటూ ఆలయ ధర్మకర్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని శైవక్షేత్రాలు విద్యుత్ దీపాలతో అలం కరించబడ్డాయి. ఏది ఏమైనా కార్తీక మాంసం ప్రతి వారి లో భక్తిభావజాలాలను పెంపొందిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం..

### మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి..




**మణుగూరు/పినపాక, మహా :** యువత భవిష్యత్తు నాశనం చేసే మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని, వాటికి బలి కావొద్దని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పినపాక శ్రీ విద్యా కాలేజీలో మంగళవారం జరిగిన డ్రగ్స్‌పై యుద్ధం అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డ్రగ్స్ మనసును మాయచేసి జీవితాన్ని చీకటిలోకి నెడతాయని, క్రమశిక్షణతో చదువులో రాణించి మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సదస్సులో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## ఆవులను ఢీకొని మోటర్ సైకిలిస్టు మృతి

**కారేపల్లి, మహా :** రోడ్డుపై వెళ్తున్న ఆవులు ఒక్కసారి బెదిరి రోడ్డు మధ్యకు రావటంతో వాటిని ఢీకొన్న మోటర్ సైకిలిస్టు మృతి చెందిన ఘటన కారేపల్లి పెట్రోల్ బంక్ వద్ద సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెల్పిన వివరాలు, కూల్‌హోల్‌సేల్ షాపు సీసీ పుటేజీలో నిక్షిప్తమైన వివరాల ప్రకారం.. కారేపల్లి మండలం బక్కలతండాకు చెందిన మాలోత్ నరేష్(38) అయ్యప్ప మాల ధరించి ఉన్నాడు. పండగ పూట పిండి వంటలకు కావల్సిన పిండిని మరపట్టించటానికి మోటర్ సైకిల్‌పై తన ఇద్దరు పిల్లలతో కలిసి కారేపల్లి వస్తున్నాడు. పెట్రోల్ బంక్ మూలమలుపు వద్ద వెంకిట్యాతండాకు చెందిన కేలోత్ భద్రు తన దుక్కిటావులను మేపటానికి తోలుకెళ్తున్నాడు. భద్రు మోటర్ సైకిల్ పై ఉండి ఆవులను తీసుకవెళ్తున్నాడు. ఇదే క్రమంలో వెనక నుండి మాలోత్ నరేష్ మోటర్ సైకిల్‌పై వస్తుండగా అవులు ఒక్కసారే బెదిరి రోడ్డు మధ్యలోకి వచ్చాయి. దీంతో వాటిని ఢీకొట్టిన నరేష్ మోటర్ సైకిల్ పై నుండి రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయమై స్పృహా కోల్పోయాడు. మోటర్ సైకిల్‌పై వెనక కూర్చున్న పిల్లలు స్వల్ప గాయలతో బయటపడ్డారు. తీవ్రంగా గాయపడిన నరేష్‌ను ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందాడు. మృతునికి భార్య విజయ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయ్యప్పమాల ధరించిన నరేష్ మృతితో గ్రామంలో విషాదఛ్చాయలు నెలకొన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

FOLLOW: @ANNTELUGU
22-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కోడిపుంజు ఖరీదు అక్షరాల రూ. 3500

## వైద్యం వికటించి మూగజీవాలు మృత్యువాత

### ఈ డాక్టర్ వైద్యం వింత... న్యాయం చేయాలని బాధిత రైతుల డిమాండ్




**కారేపల్లి, మహా:** వైద్యం వికటించి మూగజీవాలు మృత్యు పడిన ఘటన కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధిత రైతులు తెల్పిన వివరాలు ప్రకారం గిద్దవారిగూడెంకు చెందదిన జర్పుల లాల్‌సింగ్ తన మేక కాలుకు పెన్సింగ్ వైరు గ్రుచ్చుకోవటంతో దానిని కారేపల్లి ప్రభుత్వ పశు వైద్యశాలకు తీసుకెళ్లాడు. పశువైద్య సిబ్బంది మేకకు ఇంజక్షన్ వేశారు. మేకను ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే మేక నాలుగు కాళ్లు చచ్చు పడిపోవడంతో మరల తిరిగి కారేపల్లి లోని పశు వైద్యశాలకు తీసుకువెళ్లాడు. కారేపల్లి భరత్‌నగర్‌కు చెందిన సోమందుల నాగరాజు తన ఇంట్లో పెంచుతున్న పందెం కోడికి పశు వైద్యశాలలో ఇంజక్షన్ చేయించాడు. ఇంజక్షన్ చేసిన కొద్దిసేపటికే కోడి మృతి చెందడంతో బాధితుడు పశువైద్య సిబ్బందిని నిలదీశాడు. ఈనెల 19న సామ్యతండాలో సైతం వాంకుడోత్ రాముకు చెందిన బర్రె దూడకు పశు వైద్య సిబ్బంది నట్టల నివారణ మందులు వేశారు. దాంతో బర్రెదూడ ఆరోగ్యం బలహీన పడడంతో రైతు కారేపల్లి ప్రభుత్వ పశు వైద్యశాలకు తీసుకురాగా వైద్య సిబ్బంది మూడు ఇంజక్షన్లు చేయడం దూడ అదే రోజు రాత్రి మృతి చెందినట్లు బాధిత రైతు రాము తెలిపాడు. తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. ఈ విషయమై మండల పశు వైద్యాధికారి ఎం.ఉపేందర్ ను మీడియా వివరణ కోరగా వైద్య సిబ్బంది ఇచ్చిన మందులు, ఇంజక్షన్ల వల్ల ఎటువంటి ప్రాణ హానికరం ఉండదన్నారు. వాటికి ఉన్న జబ్బుల మూలంగానే అవి మృతిచెంది ఉంటాయన్నారు. ఇంజక్షన్ చేసిన తర్వాత మేక కాళ్లు బలహీన పడడం సాధారణమేనని దానిని వైద్య సిబ్బంది పరిశీలనలో ఉంచనున్నట్లు తెలిపారు.




## రోడ్డు మరమ్మత్తు పనులు త్వరలో ప్రారంభం



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో రోడ్డు మరమ్మత్తు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షాల ప్రభావం తగ్గగానే ఆర్%�데%బి అధికారుల ద్వారా మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యేలా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ ఎమ్మెల్యే లక్ష్యమని, సోషల్ మీడియాలో విమర్శలతో ప్రజల మద్దతు దక్కదని పీరినాకి నవీన్ వ్యాఖ్యానించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో రోడ్లు పాడైపోయినా ఒక్క అడుగు ముందుకు వేయలేదని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో లైకులు కోసం విమర్శలు చేసే నేతల కాలం ముగిసింది. పాయం వెంకటేశ్వర్లు చేసే పనితో ప్రజల మనసులు గెలుచుకుంటున్నారని మండల నాయకులు హరిప్రసాద్, రమేష్, సురేష్, షేక్ సబీర్, రాజు తదితరులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక...



**ఖమ్మం,మహా:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లభ్యతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. చింతకాని, బోనకల్ మండలాల్లో ఇసుక సమస్య కారణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆలస్యం అవుతుందని, ఈ సమస్య పరిష్కారం కోసం ముదిగొండ మండలం నుంచి ఇసుక స్టాక్ తెప్పించి చింతకాని, బోనకల్ మండలాల్లో ఇసుక డంప్ ఏర్పాటు చేసి ఇంటి నిర్మాణానికి ఎక్కడ ఎటువంటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక సరఫరాలో మండల స్థాయిలో ఉన్న సమస్యలను తహసిల్దార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి పరిష్కరించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు, హౌసింగ్ ఏఈ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి

**ఖమ్మం,మహా:** జాతీయ రహదారి 163జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారి 163జీ పెండింగ్ భూ సేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అమరావతి –నాగపూర్ జాతీయ రహదారి 163జీ క్రింద వైరా, బోనకల్, చింతకాని మండలంలో చెల్లింపులకు సంబంధించి ఉన్న పలు సమస్యలకు పరిష్కారం చూపించామని, ఇక్కడ భూ బదలాయింపు జరిగినందున పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. రఘునాధపాలెం మండలం వివి పాలెంలో 2.32 హెక్టార్ల భూ సేకరణ 3డీ గెజిట్ ప్రచురించి నవంబర్ చివరి నాటికి అవార్డు పాస్ చేసి భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.